కాగజ్‌నగర్‌లోని పేపర్ మిల్లు

- పూర్వవైభవం దిశగా అడుగులు
- ఫలించిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పట్టుదల
- వందలాది మంబికి ఉపాధి

స్వరాష్ట్రంలో ఎస్పీఎంకు మహర్దశ

సీఎం కేసీఆర్, మంత్రికేటీఆర్ చొరవతో మిల్లు పునఃప్రారంభం

కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ) : నిజాం కాలంలో 1938లో స్థాపించబడి.. దేశంలోనే పురాతనమైన పేపర్‌మిల్లుగా ప్రసిద్ధిగాంచింది. 1943లో ఎస్పీఎంలో పేపర్ ఉత్పత్తి ప్రారంభమైంది. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ లాభాల బాటలో సాగిన ఈ పేపర్ మిల్లు.. ఆపై యాజమాన్యాల చేతులు మారి క్రమంగా నష్టాల బాటపట్టింది. సమైక్య పాలకుల పట్టింపు లేని తనంతో ఎన్నో ఒడిదొడుకుల మధ్య 2014లో మూతబడింది. దీంతో ప్రత్యక్షంగా.. పరోక్షంగా వేలాది మంది కార్మిక కుటుంబాలు వీధినపడ్డాయి. తిరిగి స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు చొరవతో పున:ప్రారంభమై కొనసాగుతోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎస్పీఎం పరిస్థితి మారిపోయింది. వేలాది మంది కార్మికులకు ఉపాధిని కల్పించే పరిశ్రమలకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో చేయూతనందించడంతో ఎస్పీఎం తిరిగి పునఃప్రారంభమైంది. 2014లో మూతబడిన ఎస్పీఎం ప్రభుత్వం కల్పించిన రాయితీలతో కొత్త యాజమాన్యం ఆధ్వర్యంలో 2018 ఆగస్టులో తిరిగి ప్రారంభమైంది. సమైక్యపాలనలో పరిశ్రమ మూతపడడంతో రోడ్డున పడ్డ వందలాది మంది కార్మికులకు తిరిగి ఉపాధి దొరికింది. వచ్చీరాని ఎస్పీఎంలో తిరిగి పేపర్ ఉత్పత్తి ఆరంభించింది. వందలాది మంది కార్మికుల కుటుంబాల్లో సంతోషం నిండింది. వందలాది మంది కార్మికులకు ఉద్యోగాలు, ఉపాధి కలగడంతో కాగజ్‌నగర్ పట్టణంలో వ్యాపార వాణిజ్యాలు తిరిగి పూర్వ వైభవం సంతరించుకున్నాయి. నేడు ప్రత్యేకంగా, పరోక్షంగా 1500 మంది ఉపాధి పొందుతున్నారు.

ఎస్పీఎం ప్రయాణం ఇది..

1938 లో ప్రారంభమై బిర్లా (పోదారిస్) యాజమాన్యంలో స్థాపించబడిన పేపర్ మిల్లులో 1943లో పేపర్ ఉత్పత్తి ప్రారంభమైంది. ఆ తరువాత 1950లో ఎస్పీఎం పూర్తిగా బిర్లాగ్రూప్ ఆధీనంలోకి వెళ్లింది. అప్పటి నుంచి పేపర్ ఉత్పత్తి నిరాటకంగా సాగింది. ఆరు రకాల పేపర్లను కంపెనీలో ఉత్పత్తి చేసేవారు. రోజుకు 300 టన్నుల పేపర్ ఉత్పత్తి అయ్యేది. 2007-08 లో కంపెనీలో రెండు కొత్త యంత్రాలను ఏర్పాటు చేసి ఉత్పత్తిని మరింత పెంచాలనే లక్ష్యంగా బడీబీఐ(ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) లో మిల్లుని తాకట్టు పెట్టి రూ.350 కోట్ల రుణాన్ని యాజమాన్యం తీసుకుంది. అప్పటి నుంచి కంపెనీకి కష్టాలు మొదలయ్యాయి. తీసుకున్న రుణాలను కంపెనీ అభివృద్ధికి వినియోగించకపోవడంతో కంపెనీ నష్టాల బాటపట్టింది. దీంతో 2014 సెప్టెంబర్ 27న యాజమాన్యం కంపెనీని షట్‌డౌన్ పేరిట మూసేసింది. కంపెనీ మూసే నాటికి 3,200 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో 1,550 మంది పర్మినెంట్ కార్మికులు కాగా, 1,150 మంది కాంట్రాక్టు వర్కర్స్, 500 ఇతర స్టాఫ్ ఉన్నారు. వీరే కాకుండా వందలాది మంది కార్మికులు పరోక్షంగా ఎస్పీఎం ద్వారా ఉపాధిని పొందేవారు. ఎస్పీఎం యాజమాన్యం బడీబీవ పట్ల తీసుకున్న రూ. 350 కోట్ల రుణం వడ్డీలతో కలిపి రూ.422 కోట్లకు చేరింది. యాజమాన్యం అప్పులు తీర్చక పోవడంతో, 2016 అక్టోబర్ 22న మిల్లుని బడీబీవ స్వాధీనం చేసుకుంది. దీంతో కార్మికుల్లో ఆందోళన మొదలైంది. బడీబీవలో తీసుకున్న అప్పులతో పాటు ఇంటీరియర్ రిసొల్యూషన్ (ఎన్‌సీఎల్‌టీ) అంటే కంపెనీకి ఉన్న అప్పులు, ఆస్తులను గుర్తించారు. ముడిసరుకు బకాయిలు 200 కోట్లు, కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు రూ.70 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. మూతబడిన మిల్లుని ఎలాగైనా తిరిగి పునరుద్ధరించాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రయత్నాలు చేశారు. ట్రిబ్యునల్ తీర్పుతో నాలుగేళ్ల తరువాత మళ్లీ కాగజ్‌నగర్ కాగితపు పరిశ్రమ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా 2018 ఆగస్టులో తిరిగి ప్రారంభమైంది. జేకే కంపెనీ టేకోవర్ చేసేందుకు ముందుకు వచ్చింది. ఎస్పీఎంను కార్మికులతోపాటు పూర్తిస్థాయిలో తన ఆధీనంలోకి తీసుకొని రూ.628 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు జేకే కంపెనీ ముందుకు రావడంతో.. ప్రభుత్వం పలు రకాల రాయితీలను కల్పిస్తూ జీవో 18ని విడుదల చేసింది.

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికుల్లో భరోసా కల్పించింది. 2018 ఆగస్టు 2న కేటీఆర్ చేతుల మీదుగా పునరుద్ధరణ పనులు ప్రారంభించిన యాజమాన్యం శరవేగంగా మిల్లుని పునరుద్ధరించింది. 2019 ఫిబ్రవరి 7న ఎస్పీఎంలో తిరిగి పేపర్ ఉత్పత్తి మొదలైంది. సీమాంధ్ర పాలకుల నిర్లక్ష్యంతో మూతబడిన సిర్పూర్ పేపర్‌మిల్లు మళ్లీ స్వరాష్ట్రంలో సగర్వంగా ప్రారంభమైంది.

సాగు ఖర్చులకు ఇబ్బంది లేదు..

కన్నెపల్లి, అక్టోబర్ 24 : సీమాంధ్ర పాలకులు చెయ్యబట్టి ఎవ్వనం అరిగోసయ్యింది. పెట్టుబడి ఖర్చులు కూడా ఎళ్లిక ఎన్నో ఇబ్బందులు పడ్డం. ఇగ సీఎంగా కేసీఆర్ అవ్వనంకనే రెండు సార్లు రైతుబంధు ఇస్తున్నరు. విత్తనాలు, కూలీల ఖర్చులకు ఇబ్బంది లేకుండా అయ్యింది. సీజన్‌కు ముందే ఖాతాల్లో డబ్బులు వేయడంతో విత్తనాలు, ఎరువులు కొనుక్కుంటున్నం. రైతుబంధు సమాయాన్ని రూ. 10 వేల నుంచి రూ. 16 వేల వరకు పెంచుతున్నట్లు కేసీఆర్ మ్యానిఫెస్టోలో పెట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ ఖర్చులకు ఇబ్బంది లేకుండా మరింత ఆసరా కానుంది. ఇలాంటి ప్రభుత్వాన్నే రైతులు కోరుకుంటున్నారు. **- టకిరె సత్యనారాయణ, రైతు , కన్నెపల్లి**

పెట్టుబడి సాయంతోనే సాగు

నేనైతే సర్కారు ఇస్తున్న పెట్టుబడి సాయంతోనే పంటలు వేస్తున్న. నాకు నాలుగెకరాల భూమి ఉన్నది. కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు ఎకరాకు రూ. 10 వేలు సాయం అందిస్తున్నది. అంటే నాకు ఏడాదికి రూ. 40 వేలు వస్తున్నయ్. గిప్పుడు నేనైతే అప్పు కోసం ఎక్కడికీ పోతలేను. ఎవ్వరి దగ్గరా బాకీ అడగకుండా చాలా చక్కగా వ్యవసాయం చేసుకుంటున్న. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ గెలిస్తే ఎకరాకు రూ.16 వేలు పడాదికి ఇస్తమని చెబుతున్నరు. పేద రైతులకు ఇది ఎంతో మేలు చేస్తది. రైతుల కుటుంబాలు ఇప్పుడు కొద్దో గొప్పో సంతోషంగా ఉంటున్నయంటే అది సీఎం కేసీఆర్ సారు చెయ్యవట్టే. ఆయన నల్లంగుండాలి. **- రాథోడ్ జైపాల్, లింగాపూర్**

ఎవుసం చెసేటోళ్లకే తెలుస్తది..

ఖానాపూర్, అక్టోబర్ 24 : నేను 35 ఏండ్ల నుంచి ఎవుసం చేస్తున్న. ఎవుసం చేసేటోళ్లకే రైతులకు కష్టాల విలువ తెలుస్తది. గతంలో కరెంటు ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో తెల్వని పరిస్థితి ఉండేది. గిప్పుడయితే 24 గంటల కరెంట్ ఉంటున్నది. గప్పటిలెక్క ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతలేవు. ఇగ రైతులు పంటలు వేసుకునేందుకు ఇబ్బంది పడొద్దని ప్రభుత్వమే ఏడాదికి రూ. 10 వేలు ఎకరాకు ఇస్తున్నది. గిప్పుడు మళ్లీ గెలిస్తే రూ. 16 వేలు ఇస్తనని సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో చెప్పిండు. గిట్లయితే అందరం ఆయనకే మద్దతుగా నిలుస్తం. రైతుల కష్టాలను గతంలో పట్టించుకున్నోళ్లే లేరు. ఫస్ట్ మా బాధల్ని తీర్చింది సీఎం కేసీఆరే. అందుకే ఆయన చేసిన సాయాన్ని మరిచేది లేదు. **- పడిగెల చంద్రయ్య, పాత తర్లపాడు**

అమ్మల రంది పోయింది..

ఖానాపూర్, అక్టోబర్ 24 : గతంలో సాగ చేద్దామంటే ఎన్నో ఇబ్బందులు ఉంటుండే. సాగుకు పెట్టుబడులు ఎల్లక తిప్పలయ్యేది. సీఎం కేసీఆర్ అవ్వనంకనే మా రంది పోయింది. మిషన్ కాకతీయతోని చెరువుల కింద రెండు పంటలు పండుతున్నయ్. రెండు కాలాలూ వరినే వేస్తున్న. ఇగ పెట్టుబడి సాయంతోని అప్పులు చేసే రంది పోయింది. రైతుబంధు వచ్చినంకనే అప్పుల కోసం చూరీల చుట్టూ తిరిగే తిప్పలు తప్పింది. ఇప్పుడు కేసీఆర్ సారు రైతు బంధు సాయం చేస్తమని చెబుతున్నడు. ఇప్పట్లెకైతే ఎకరాకు రూ. 10 వేలు ఏడాదికి ఇస్తున్నడు. ఇగ మళ్లా గెలిస్తే రూ. 16 వేలు ఇస్తనని మ్యానిఫెస్టోలో పెట్టిండు. ఆయన గెలిస్తనే మంచి పనులు అయితయ్. మళ్లీ ఆయనే సీఎంగా ఉండాలే. **- రామిడి నర్సయ్య, తర్లపాడు**

కష్టం తెలిసిన రైతు కేసీఆర్..

నిర్మల్(బీ), అక్టోబర్ 24: రైతుల కష్టమంతా సీఎం కేసీఆర్‌కు తెలుసు. ఏదేండ్ల నుంచి ఆయన చేస్తున్న మంచి పనులంతా రైతుల గురించే. మరోసారి అధికారంలోకి రాగానే రైతు బంధు సాయం పెంచతమని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించడం మన సంబురమనిపించింది. రైతుబంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నడు. ఇప్పటికే రుణమాఫీ చేసి మమ్మల్ని అప్పుల బాధ నుంచి విముక్తి చేసిన్రు. ఎకరాకు రూ. 10వేలు ఇస్తూ పెట్టుబడికి తోడవుతున్నడు. దళారులతో ఇబ్బందులు లేకుండా చేస్తున్నడు. ఇక పండిన పంటల్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నది. పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నది. ఇప్పుడిస్తున్న రైతు బంధు సాయాన్ని పెంచతనని ఆయన చెప్పుంగనే మస్తు సంతోషమైనది. ఆయన చెప్పిండంటే చేస్తడు. గతంలో చెప్పనివెన్నో చేసిండు. గిప్పుడు మాకు సీఎం కేసీఆర్ మీద నమ్మకమున్నది. రైతులంతా సీఎం కేసీఆర్‌కే అండగా నిలుస్తరు. నాశైతే పూర్తి నమ్మకమున్నది. **- బొమ్మన శ్రీనివాస్, రైతు**

సారును మరువం..



భీంపూర్, అక్టోబర్ 24 : మా కుటుంబానికి గట్టుమీది టోర్రేరాంపూర్ శివారుల ఐదెకరాల రాళ్ల భూమి ఉన్నది. మా తాత, ముత్తాతల నుంచి పడితుగానే ఉండేది. గా ఉమ్మడి సర్కారోళ్లు రైతుకు నయాపైసా ఇయ్యకు, పెట్టుబడికి పైసలు ఎల్లక భూమి ఉన్నా ఎప్పుడూ గడ్డి గాదంతోటే ఉండేది. ఇగ కూలి చేసుకుంటనే బతికేటోళ్లం. ఎప్పుడయితే సీఎం కేసీఆర్ అచ్చిండ్రో గప్పటినుంచి మా బతుకులు మారినయ్. రైతుబంధు షురూ అయినంకనే మా బల్లెల అందరూ గుంట నూక ఐదిసి పెట్టకుండా సాగచేస్తున్నరు. ఇవుడు నాకు ఏడాదికి రూ. 50 వేలు అస్తున్నయ్. మల్లా గెలిస్తే ఏడాదికి ఎకరాకు రూ. 16 వేలు ఇస్తనని సీఎం కేసీఆర్ సారు మొన్న చెప్పిండు. గిట్లయితే మా ఖుల్లో అంతా ఆయనే మల్లా రావాలె అంటున్నరు. గరీబుకు మంచిగ చేసుడు ఆయనతోనే అయితది. గింత మంచి పనులు జెస్తున్న కేసీఆర్ సారునెందుకు మరుస్తం. **- కుడిమెత లక్ష్మణ్, టర్కిరాంపూర్**

రైతుల పార్టీ బీఆర్ఎస్

గతంలో రైతులను పట్టించుకున్న లీడరే లేదు. ఎన్నో కష్టాలు పడ్డం. పంట సాగు చేయాలంటే అప్పుల కోసం తిరగాల్సి వచ్చేది. సీఎం కేసీఆర్ అచ్చినంకనే మా కష్టాలన్నీ ఒక్కొక్కటీ పోతున్నయ్. మీం అడగకముందే రైతు బంధు సాయం ప్రకటించిండు. ఎకరకు రూ. పదివేలు ఏడాదికి ఇస్తున్నడు. నాకున్న ఐదెకరాలకు ఏడాదికి రూ.50 వేలు వస్తున్నయ్. ఇప్పుడు పెట్టుబడి కోసం అప్పులు చేస్తలేను. రాష్ట్రంలో మళ్లీ గెలిస్తే రూ. 16 వేలు ఇస్తమని సీఎం కేసీఆర్ చెబుతున్నడు. ఇప్పటికే మ్యానిఫెస్టోలో ఇదే పెట్టిండు. ఇట్లయితే నాలాంటి బీద రైతుకు మంచి జరుగతది. పెట్టుబడి తిప్పలు తప్పుతయ్. రైతులకు మంచిజేసుడంటే సీఎం కేసీఆర్‌తోనే అయితది. **-రాథోడ్ సంతోష్, లింగాపూర్**

ఇది రైతులకు మరింత భరోసా..

జైపూర్, అక్టోబర్ 24: నాకు రామారావుపేట శివారులో రెండున్నర ఎకరాల భూమి ఉంది. ప్రభుత్వం రైతుబంధు ప్రారంభించినప్పటి నుంచి ప్రతి సీజన్‌కూ రూ. 12,500 సాయం అందుతున్నది. వీటిని ఎరువులు, విత్తనాలు కొనేందుకు వాడుకుంటున్న. గిప్పుడు బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే రైతుబంధు సాయం పెంచతరంట. మ్యానిఫెస్టోలో పెట్టిరని ఓళ్లో అందరూ అనుకుంటున్నరు. చాలా సంతోషంగా ఉంది. పెట్టుబడి ఖర్చులకు ఎంతో ఆసరగా ఉంటుంది. ఈ నిర్ణయమైతే రైతులకు మరింత భరోసా కలిగిస్తున్నది. నేనైతే రైతులకు మంచి చేసేటోళ్లకే ఓటేస్తా. **- పూదరి సత్తయ్య, రామారావుపేట**

రూ.16,000

'రైతు ఆత్మబంధు'పు బీఆర్ఎస్

పంట పెట్టుబడి మద్దతు పథకం

యేడాదికి ఎకరాకు 'రైతుబంధు' సాయం

- ఉమ్మడి జిల్లాలో 1.53 లక్షల మంది రైతులకు లబ్ధి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొనడంపై కర్నకుల హర్షాతిరేకాలు

రాత్రో దొంగోనోలే వచ్చే కరెంట్ కోసం రైతులు పడిగాపులు కాసేటోళ్లు. మోటార్ వేసేందుకు పోయి ఏ తేలుకుట్టో, పాము కరిసో లేదా కరెంట్ షాక్ కొట్టో సచ్చిపోయేటోళ్లు. ఒక్క మాటలో చెప్పాలంటే నాడు వ్యవసాయం అంటే దండగ.. కానీ తెలంగాణ వచ్చాక పరిస్థితి పూర్తిగా మారింది. పంట పెట్టుబడికి రైతులు అప్పు చేసే అక్కర లేకుండా సీఎం కేసీఆర్ రైతు బంధు పథకాన్ని తీసుకొచ్చిండు. ఎకరం భూమి ఉంటే యేడాదికి రూ.10 వేలు పెట్టుబడి కింద రైతుల ఖాతాల్లో వేయిస్తున్నరు. 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడంతో పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా పోయింది. నాడు దండగ అన్న వ్యవసాయం పండుగైంది. సీఎం కేసీఆర్ భాషలో చెప్పాలంటే ఇప్పుడిప్పుడే తెలంగాణ రైతులు తెల్లబడుతున్నరు. రైతుల బాగు కోసం వ్యవసాయవిరోధకరణ లక్ష్యంగా కేసీఆర్ మరో నిర్ణయం తీసుకున్నారు. రూ.10 వేలు వస్తున్న రైతుబంధును రూ.16 వేలు చేయనున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రాగానే దాన్ని అమలులోకి తీసుకురానున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది రూ.12 వేలు ఇచ్చి, మరుసటి ఏడాది నుంచి కొద్దికొద్దిగా పెంచుకుంటూ రూ.16 వేలు చేయనున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొనడంతో రైతులు తెగ సంబురపడిపోతున్నారు. కేసీఆర్‌తోని ఏదైనా సాధ్యం అయితదని చెప్తున్నారు. పెట్టుబడి సాయం పెంచుతామని ప్రకటించి రైతులకు పక్షపాతిగా బీఆర్ఎస్ మరోసారి నిలిచిందంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 1.53 లక్షల మంది రైతులకు పెంచిన రైతుబంధు ద్వారా లబ్ధిచేకూరనుంది. తాజాగా ఇస్తున్న పోడుపట్టాలతో రైతుల సంఖ్య మరింత పెరుగనుంది. రైతుబంధు సాయం పెంపు హామీపై రైతుల స్పందనలు వారి మాటల్లోనే..

ఓటును పూర్తిస్థాయిలో వినియోగించుకుంటాం

దుకు వారి సమీప ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశారు. రెండు నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన ఏర్పాట్లు కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్, తాగునీరు, ర్యాంపు, మరుగుదొడ్లు లాంటి కనీస వసతులు సమకూర్చనున్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సిబ్బంది ఒకరోజు ముందుగానే కేంద్రాలకు చేరుకొని అక్కడ బస చేయాలి. వారికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

పోలింగ్ నిర్వహణకు 3,552 సిబ్బంది

ఆదిలాబాద్ జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 592 పోలింగ్ స్టేషన్ల నిర్వహణ కోసం 3,552 సిబ్బంది అవసరమవుతారని అధికారులు గుర్తించారు. వివిధ ప్రభుత్వ శాఖలవారీగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమాచారాన్ని సేకరించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ముగ్గురు సహాయ సిబ్బంది అవసరమవుతారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో 1,450 మంది అవసరం కాగా వీలో 290 ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 290 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 870 మంది ఇతర సహాయ సిబ్బంది ఉన్నారు. బోథ్ నియోజకవర్గంలో 302 ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 302 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 906 మంది ఇతర సహాయ సిబ్బంది ఉన్నారు. వారి సమాచారాన్ని ఎన్నికల సంఘం పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. అదనంగా 20 శాతం సిబ్బందిని రిజర్వులో ఉంచుతారు. పోలింగ్ సిబ్బంది సొంత నియోజకవర్గం, మండలం కాకుండా ఇతర ప్రాంతాల్లో ఎన్నికల విధులు నిర్వహించాలి. జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారిగా ఆదిలాబాద్ నియోజకవర్గానికి ఆర్డీవో ప్రవీణ, బోథ్ నియోజకవర్గానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయ్ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారు.

592 పోలింగ్ స్టేషన్లు.. 3,552 మంది సిబ్బంది..

- ఎన్నికల నిర్వహణకు అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు
- కేంద్రాల్లో వసతుల కల్పన.. రిటర్నింగ్ అధికారుల నియామకం

ఆదిలాబాద్, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ జిల్లాలో 4,42,438 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో 2,35,748 ఓటర్లు ఉండగా.. ఇందులో పురుషులు 1,15,835 మంది, మహిళలు 1,19,908 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు. బోథ్ నియోజకవర్గంలో 2,06,690 ఓటర్లు ఉండగా.. ఇందులో పురుషులు 1,00,656, మహిళలు 1,06,031, ఇతరులు ముగ్గురు ఉన్నారు. వీరితోపాటు ఎన్నారై ఓటర్లు 12 మంది, సర్వీస్ ఓటర్లు 771 మంది ఉన్నారు. నవంబర్ 3 నుంచి పడే తేది వరకు ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లోని నామినేషన్ల స్వీకరణ, 30 పోలింగ్ జరగనుంది. రెండు నియోజకవర్గాల్లో 592 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆదిలాబాద్ నియోజకవర్గంలో 290, బోథ్ నియోజకవర్గంలో 302 ఉన్నాయి. రెండు నియోజకవర్గాల్లో ప్రజలు తమ

- అసంతృప్తిలో ముందు నుంచి పార్టీ కోసం కష్టపడిన నాయకులు
- ప్రెస్‌మీట్‌లు పెట్టి మరీ బీజేపీ వైఖరిని ఎండగట్టిన ఆశావహులు

కమలం కకావికలం

బీజేపీలో పారాచూట్ నాయకులకే టికెట్లు

- అసంతృప్తిలో ముందు నుంచి పార్టీ కోసం కష్టపడిన నాయకులు
- ప్రెస్‌మీట్‌లు పెట్టి మరీ బీజేపీ వైఖరిని ఎండగట్టిన ఆశావహులు

మంచిర్యాల, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : బీజేపీలో టికెట్ల పంచాయతీ ముదిరిపోకాన పడింది. ఒకవైపు బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతున్నది. మరోవైపు కాంగ్రెస్ కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించింది. రెండు ప్రధాన పార్టీలు అభ్యర్థులు ప్రకటించినా.. బీజేపీ మాత్రం ప్రకటించకపోవడం ఆ పార్టీకి అభ్యర్థుల్లో దొరకకం లేదనే ప్రచారం ఊపందుకోంది. ఈ నేపథ్యంలో మొన్నీ మధ్యే కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన కమలం పార్టీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది నియోజకవర్గాలకు ఏడు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. కానీ.. ఇందులో రెండు నియోజకవర్గాల్లో ముందు నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న వారిని కాదని, ఉన్న ఫలంగా ఈ మధ్యే ఊడిపడిన పారాచూట్ నాయకులకు టికెట్లు ఇవ్వడం ఉమ్మడి జిల్లా కమలంలో అగ్గి రాజేసింది. దీంతో ఆ నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. టికెట్ ప్రకటించిన రోజే నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రమాదేవి పార్టీకి రాజీనామా చేశారు. ముథోల్ టికెట్ తనకు ఇవ్వకుండా బీజేపీ అధిష్ఠానం ఇన్యాయం చేసిందని ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఆమె కంటతడి పెట్టుకున్నారు. పదేండ్ల నుంచి పార్టీ కోసం కష్టపడుతుంటే గుర్తింపు ఇవ్వలేదని వాపోయారు. తనను కాదని ఏకాది క్రితం పార్టీలో చేరిన మాజీ డీసీసీ అధ్యక్షుడు రామారావు పటేల్‌కు టికెట్ ఇవ్వడంపై ఆమె బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఏదేమైనా పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. 2018 ఎన్నికల్లో రాష్ట్రంలో పోటీ చేసిన బీజేపీ నాయకులు అందరి కంటే తనకే ఎక్కువ ఓట్లు వచ్చాయని, అలాంటి తనను పక్కన పెట్టడం సరికాదని వాపోయారు.

బెల్లంపల్లిలో వివేక్ చిచ్చు

బెల్లంపల్లి నియోజకవర్గంలో బీజేపీ టికెట్ కావాలనే ఓడిపోయే డమ్మీ అభ్యర్థికి ఇచ్చినట్లు చెప్పున్నారు. కాంగ్రెస్ పార్టీ గద్దం వినోద్‌కు టికెట్ వచ్చింది. దీంతో బీజేపీ పార్టీలో ఉన్న వినోద్ తమ్ముడు మాజీ ఎంపీ గడ్డం వివేక్ తన అన్న కోసం లోపొయికారిగా పని చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అన్నకు పోటీ తగ్గించేందుకు బీజేపీ ఓటు బ్యాంక్‌తోపాటు, గతంలో తాను కాంగ్రెస్‌లో పనిచేసినప్పుడు తన వెంట ఉన్న కేడర్‌ను అన్న వైపు తిప్పించుకు చక్రం తిప్పుతున్నారనే చర్చ నడుస్తోంది. అందుకోసమే బీజేపీ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి కొయ్యల ఏమాజీని తప్పించి, కావాలనే ఆమురాజుల శ్రీదేవికి టికెట్ ఇప్పించారని చెప్పున్నారు. ఏమాజీ సైతం ప్రెస్‌మీట్ పెట్టే ఇదే విషయాన్ని చెప్పారు. అన్న వినోద్ కోసం వివేక్ బీజేపీ పార్టీని బలిస్తున్నారంటూ మండిపడ్డారు. శ్రీదేవి అభ్యర్థిత్వాన్ని మార్చాలంటూ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. అసలు ఈ నియోజకవర్గంలో కమలం పార్టీకి పెద్దబల్ల లేదు. పోటీ చేసినా గెలవదు. ఈ విషయం అర్థం చేసుకునే వివేక్ తన అన్న కోసం పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించారని, అందుకే సొంత పార్టీ కోసం కష్టపడుతుంటే గుర్తింపు ఇవ్వలేదని వాపోయారు. తనను కాదని ఏకాది క్రితం పార్టీలో చేరిన మాజీ డీసీసీ అధ్యక్షుడు రామారావు పటేల్‌కు టికెట్ ఇవ్వడంపై ఆమె బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఏదేమైనా పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. 2018 ఎన్నికల్లో రాష్ట్రంలో పోటీ చేసిన బీజేపీ నాయకులు అందరి కంటే తనకే ఎక్కువ ఓట్లు వచ్చాయని, అలాంటి తనను పక్కన పెట్టడం సరికాదని వాపోయారు.

వినోద్ కోసమే వివేక్ కుట్ర

బెల్లంపల్లి, అక్టోబర్ 24 : మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి అభ్యర్థి గద్దం వినోద్ విజయానికి ఆయన సోదరుడు మాజీ ఎంపీ వివేక్ కుట్రలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ ఆరోపించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా జీవితంలో లేని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవిని బెల్లంపల్లి బీజేపీ అభ్యర్థిగా ప్రకటించడం అన్యాయమన్నారు. బెల్లంపల్లిలో కాంగ్రెస్ గెలుపు కోసం వివేక్ అనుచరులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేశానని చెప్పారు.

మాట్లాడుతున్న కొయ్యల ఏమాజీ

శ్రీదేవి అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్ఠానం మరోసారి పునరాలోచించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు బొల్లెద శేఖరరెడ్డి, గోపర్తి, శ్రావణ్, శ్రీనివాస్, నర్సింగ్, వాసు పాల్గొన్నారు.